# పబ్‌కు పిలిపించి.. వేలకు వేలు కట్టించి.!!

## మోష్‌పబ్ వివరాలు వెల్లడించిన డీసీపీ వినీత్

శేరిలింగంపల్లి, జూన్ 12: డేటింగ్ యాప్‌లో పరిచయాలు పెంచుకొని పబ్‌లకు తీసుకెళ్లి వేల రూపాయల బిల్లు కట్టిస్తూ మోసాలకు పాల్పడుతున్న ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి దాదాపు రూ.40 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ మోష్‌పబ్ వేదికగా నడుస్తున్న ఈ ముఠా బాగోతాన్ని పోలీసులు ఛేదించారు. ఢిల్లీకి చెందిన ఆరుగురు ముఠా సభ్యులతో పాటు ముగ్గురు మోష్ పబ్ నిర్వాహకులు, ఓ మేనేజర్ సహా 10 మందిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గచ్చిబౌలిలోని మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ జి.వినీత్ వెల్లడించారు.

ఢిల్లీ విశ్వాస్‌నగర్‌కు చెందిన ఆకాశ్‌కుమార్(27), సూరజ్‌కుమార్(23) ఈవెంట్ మేనేజర్లుగా గతంలో ఢిల్లీలోని డెవిల్స్ నైట్ క్లబ్‌ను నిర్వహించారు. కొద్ది రోజుల తర్వాత ఢిల్లీకి చెందిన అక్షత్ నరుల (23), తరుణ్(30), శివరాజ్ నాయక్(27), రోహిత్ కుమార్(19) ఓ ముఠాగా ఏర్పడ్డారు. వీరంతా కలిసి క్లబ్‌కు కస్టమర్లు రావడం కోసం అందమైన అమ్మాయిలతో డేటింగ్ యాప్‌ల ద్వారా యువకులను ఆకర్షించి.. పబ్‌కు రప్పించి అధిక బిల్లులు వేసి వారి జేబులు ఖాళీ చేయించారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన అందమైన నిరుద్యోగ యువతులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామంటూ నమ్మించి.. తమ డెవిల్స్ నైట్ క్లబ్‌లో రిక్రూట్ చేసుకున్నారు. సదరు అమ్మాయిల ఫొటోలతో మారు పేర్లు, అడ్రస్‌లతో ఫేక్ అకౌంట్లను ఆన్‌లైన్‌లో వివిధ డేటింగ్ యాప్‌లలో రిజిస్టర్ చేశారు. యువతులు డేటింగ్ యాప్‌ల ద్వారా పలువురు యువకులతో చాటింగ్ చేస్తూ పరిచయాలు పెంచుకుంటారు. వీరితో చాటింగ్ చేసిన యువకులు బయట కలిసేంత వరకు ఈ ముఠా సభ్యులే కథ నడిపిస్తారు. అనంతరం బయటకు వచ్చిన వారితో కాసేపు కాఫీ షాపుల్లో మాట్లాడి.. ఆ తర్వాత పథకం ప్రకారం పబ్‌కు తీసుకువచ్చేందుకు అమ్మాయిలను పంపిస్తారు. దీంతో అమ్మాయిలు ముందస్తు పథకంలో భాగంగా వారిని పబ్‌లోకి తీసుకొస్తారు. అక్కడ కాసేపు ఇద్దరు కలిసి మద్యం సేవిస్తారు. అనంతరం వీరు అధిక రేట్లతో రూపొందించిన ప్రత్యేక మెనూ కార్డులు చూపిస్తూ పెద్ద మొత్తంలో బిల్లులు సదరు కస్టమర్ నుంచి వసూలు చేస్తారు. బిల్లు కట్టే సమయానికి అమ్మాయి కనిపించకుండా పోతుంది. అమ్మాయితో వచ్చిన వ్యక్తి నుంచి ఆ బిల్లు మొత్తాన్ని వసూలు చేస్తారు. ఒక్కో కస్టమర్ నుంచి దాదాపు రూ. 30వేల నుంచి 40 వేల వరకు బిల్లులు వసూలు చేస్తారు. కొద్ది రోజుల తర్వాత ఈ ముఠా తమ మకాంను బెంగళూర్‌కు మార్చింది. అక్కడ గూగుల్ రేటింగ్ ఆధారంగా నష్టాల్లో ఉన్న ఓ పబ్‌ను ఎంపిక చేసుకొని.. వారిని సంప్రదించి తిరిగి అదే తరహాలో మోసాలకు పాల్పడ్డారు. ఆ తర్వాత వారి కన్ను హైదరాబాద్ నగరంపై పడింది.



మోష్‌పబ్ వ్యవహారంలో కేసు వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ జి.వినీత్

### మోష్‌పబ్ వేదికగా మోసాలు..

ఈ ముఠా మాదాపూర్ మోష్‌పబ్‌ను ఎంపిక చేసుకుంది. మోష్ పబ్ మేనేజర్ చెరుకుపల్లి సాయికుమార్(32)ను సంప్రదించి తమ పథకం వివరాలు చెప్పారు. కస్టమర్ల నుంచి వచ్చిన డబ్బులు వాటాల రూపంలో పంచుకుందామని చెప్పి ఒప్పించారు. గత సంవత్సరం ఏప్రిల్ 16 నుంచి మోష్‌పబ్‌లో మోసాలకు తెరలేపారు. ఈ తరహాలో మాదాపూర్‌లోని మోష్‌పబ్‌లో 40 రోజులుగా ఈ ముఠా సభ్యులు పలువురిని మోసం చేశారు. దాదాపు 50 నుంచి 60 మందిని మోష్ పబ్‌కు రప్పించి మోసగించినట్లు పోలీసులు గుర్తించారు. ఓ బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన మాదాపూర్ పోలీసులు.. ఢిల్లీకి చెందిన డెవిల్స్ క్లబ్ ముఠా సభ్యులు ఆకాశ్ కుమార్, సూరజ్‌కుమార్, అక్షత్ నరుల, తరుణ్, శివరాజ్ నాయక్, రోహిత్ కుమార్‌తో పాటు మాదాపూర్ మోష్‌పబ్ మేనేజర్ చెరుకుపల్లి సాయికుమార్, నిర్వాహకులు టి.తరుణ్, గంట జగదీశ్, నవోదయ గిల్లా.. మొత్తం 10 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.40 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

### ఈ యాప్‌లతో జాగ్రత్తగా ఉండాలి

డేటింగ్ యాప్‌ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, ఈ తరహా మోసాలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని డీసీపీ సూచించారు. ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు నిందితులను పట్టుకునేందుకు వీలుంటుందన్నారు. గతంలో ఢిల్లీ, బెంగళూర్‌తోపాటు ప్రస్తుతం హైదరాబాద్‌లో మోసాలు చేసిన వీరు కొద్ది రోజుల్లో మకాం నాగ్‌పూర్‌కు మార్చి అక్కడ కూడా ఇదే తరహాలో మోసాలకు పాల్పడేందుకు సిద్ధమయ్యారని, ఇంతలో వారిని పట్టుకున్నామన్నారు. ఈ సమావేశంలో మాదాపూర్ ఏసీపీ శ్రీకాంత్, ఇన్‌స్పెక్టర్ మల్లేశ్, ఎస్‌ఐ వెంకటరమణ పాల్గొన్నారు.

# బెంగళూర్ టూ హైదరాబాద్‌కు డ్రగ్స్

## దంపతులతో పాటు ముగ్గురి అరెస్టు

సిటీబ్యూరో, జూన్ 12 (నమస్తే తెలంగాణ): బెంగళూర్ నుంచి డ్రగ్స్ తెచ్చి.. హైదరాబాద్‌లో విక్రయిస్తున్న ఐదుగురు సభ్యులున్న ముఠాను తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్ బ్యూరో, బహదూర్‌పుర పోలీసులు కలిసి అరెస్టు చేశారు. పాత నేరస్తుడైన ప్రధాన నిందితుడు తన భార్యను డ్రగ్ ట్రాన్స్‌పోర్టర్‌గా ఉపయోగిస్తూ ఈ దందా నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. పోలీసుల కథనం ప్రకారం.. అంబర్‌పేటకు చెందిన సయ్యద్ ఫైజల్, అతడి భార్య మస్రత్ ఉన్నీసా బేగంపై అంబర్‌పేట ఠాణాతో పాటు బాలానగర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో డ్రగ్స్ కేసులు నమోదయ్యాయి. దంపతులిద్దరూ పాత నేరస్తులైన మహ్మద్ అబ్రార్ ఉద్దీన్, రహమత్‌ఖాన్‌తో ఒక ముఠాను తయారు చేశారు. కారు డ్రైవర్ అయిన బెంగళూర్‌కు చెందిన జునైద్‌ఖాన్‌తో స్నేహం చేస్తూ.. బెంగళూర్‌లో ఎండీఎంఏ డ్రగ్‌ను తక్కువ ధరకు కొనుగోలుచేసి, హైదరాబాద్‌లో అవసరమైన వారికి రూ.8 వేలకు గ్రాము చొప్పున విక్రయిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన నలుగురు వెళ్లి బెంగళూరులో జునైద్‌ఖాన్‌ను కలుసుకొని.. 34 గ్రాముల ఎండీఎంఏ కొనుగోలు చేసి హైదరాబాద్‌కు వచ్చారు. ఈ నెల 10వ తేదీన హసన్‌నగర్ క్రాస్‌రోడ్డులో కస్టమర్ల కోసం ఎదురు చూస్తుండగా.. టీజీనాబ్, బహదూర్‌పుర పోలీసులు కలిసి ఈ ముఠాకు చెందిన ఐదుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.4 లక్షల విలువైన 34 గ్రాముల డ్రగ్, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

# మూసీని మూసి.. వ్యాపారాలు చేసుకో.!

**అత్తాపూర్ మూసీ నది వెంట వెలుస్తున్న వ్యాపార కేంద్రాలు**

**పత్తాలేని మూసీ రివర్‌ఫ్రంట్ అధికారులు**

**వ్యాపారాలుంటే మూసీలో మట్టి పోయరు: డీసీ రవికుమార్**



మూసీపై నూతనంగా నర్సరీని ఏర్పాటు చేసిన వ్యాపారులు

బండ్లగూడ, జూన్ 12: మూసీ సుందరీకరణ కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి పనులు చేస్తుంటే.. అధికారుల నిర్లక్ష్యంతో కొందరు మూసీని రాత్రికి రాత్రి మట్టితో నింపి వ్యాపారాలకు అనువుగా మార్చుకుంటున్నారు. విషయం తెలిసినా.. అధికారులు మాత్రం తమకు ఏమీ పట్టనట్టుగా.. లేనిపోని సాకులు చెప్పి చేతులు దులుపుకొంటున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ బ్రిడ్జి నుంచి బాపూఘట్ బ్రిడ్జి వరకు ఉన్న మూసీ నది వెంట అనేక వ్యాపారాలు వెలిశాయి. మూసీ నదిని సుమారుగా పది అడుగుల మేర మట్టితో పూడ్చి, మూసీ ఒడ్డున యథేచ్ఛగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. మూసీ నది వెంట ఉన్న లక్ష్మీనగర్ కాలనీ నుంచి అంబియన్స్ పోర్ట్ కాలనీ వరకు కొంత భాగం ఓ స్వచ్ఛంద సంస్థ స్వాధీనం చేసుకుని కడిలు వేసి మూసీ నదిని కాపాడేందుకు చర్యలు తీసుకుంది. అదే లక్ష్మీనగర్ కాలనీ మూసి నది వెంట వాహనాల పార్కింగ్‌తో పాటు చిరు వ్యాపారాలు అడ్డగోలుగా వెలుస్తుండటంతో రోడ్డు చిన్నదిగా మారి.. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అనేక మంది వాహనదారులు ప్రమాదాల భారీన పడుతున్నారు. అటు సంబంధిత అధికారులతో పాటు స్థానికంగా ఉన్న ఇతర ప్రభుత్వ అధికారులు ఇలాంటి ఆక్రమణలను పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఏదో ఒక సాకు చెప్పి తప్పించుకుంటున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులు తమకు ఏమీ పట్టనట్టుగా వ్యవహరించడంపై అనేక విమర్శలకు తావిస్తున్నది.

### పత్తాలేని మూసీ రివర్‌ఫ్రంట్ అధికారులు..

మూసీ సుందరీకరణ కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మూసీ రివర్‌ఫ్రంట్ సంస్థ అధికారులు మూసీ వైపు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మూసీ అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తుంటే.. అధికారులు మాత్రం తమకు ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. రాత్రికి రాత్రే మట్టిని పోసి మూసీని మూసివేస్తున్నారు. అంతటితో ఆగకుండా.. అక్కడ వ్యాపారాలు చేసుకునేందుకు వీలు కల్పిస్తున్నారు. అలాంటి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో దర్జాగా మూసీని కబ్జాలు చేస్తున్నారు.

### పరిశీలించి చర్యలు తీసుకుంటాం : డీసీ రవికుమార్

మూసీ నది వెంట వెలుస్తున్న వ్యాపార కేంద్రాల గురించి రాజేంద్రనగర్ సర్కిల్ ఉప కమిషనర్ రవికుమార్‌ను వివరణ కోరగా.. పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారాలు ఉండటంతో మూసీలో మట్టి పోయకుండా రక్షణగా ఉంటుందన్నారు.

# కూల్చిన చోటే మళ్లీ నిర్మాణాలు

## అధికారులకు సవాల్ విసురుతున్న అక్రమార్కులు

**వ్యవసాయ భూముల్లో వెలుస్తున్న షెడ్లు**

**హెచ్‌ఎండీఏ, మున్సిపల్ అనుమతులు నిల్**

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం**

దుండిగల్, జూన్ 12: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణదారులు అధికారులకు సవాల్ విసురుతున్నారు. అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండానే యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సదరు నిర్మాణాలను స్థానిక మున్సిపల్ అధికారులు కూల్చివేసినప్పటికీ.. వారం తిరగకుండానే తిరిగి నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ అక్రమార్కులకు ఒకపక్క రాజకీయ నాయకులు, మరోపక్క అధికారులు అండగా ఉంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఫలితంగా కూల్చిన చోటే తిరిగి నిర్మాణ పనులు కొనసాగిస్తూ.. 'ఏం చేసుకుంటారో.. చేసుకోండి'.. అన్న రీతిలో నిర్మాణ దారులు వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోందని స్థానికులు చెబుతున్నారు. వివరాలిలా ఉన్నాయి.. దుండిగల్ గ్రామపరిధి సర్వేనంబర్ 450/ఏ2,449/ఈ2 లోని సుమారు 3,000 గజాల స్థల విస్తీర్ణంలో కొందరు వ్యక్తులు భారీ షెడ్డును నిర్మిస్తున్నారు. దీనికి నాలా కన్వర్షన్ గానీ, హెచ్‌ఎండీఏ అనుమతి తీసుకోకుండానే వ్యవసాయ భూముల్లో షెడ్డు నిర్మిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదుతో వారం రోజుల కిందట అధికారులు పాక్షికంగా కూల్చివేశారు. అక్రమ నిర్మాణదారులు వారం రోజులు గప్‌చుప్‌గా ఉన్నారు. వారం తర్వాత నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించడంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అటు హెచ్‌ఎండీఏ, ఇటు మున్సిపాలిటీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండానే, అది కూడా వ్యవసాయ భూమిలో షెడ్లు నిర్మించడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అవినీతా..?రాజకీయ నేతల అండదండలా..!అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు.

### అక్రమ నిర్మాణాలను తొలగిస్తాం: కమిషనర్

ఇదే విషయమై దుండిగల్ మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారి సంజనను వివరణ కోరేందుకు యత్నించగా ఆమె స్పందించడంలేదు. దీంతో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణను వివరణ కోరగా.. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అనుమతిలేని నిర్మాణాలను తొలగిస్తామన్నారు. అక్రమార్కుల వెనుక ఎంతటివారు ఉన్నా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఎవరూ ఉల్లంఘించినా ఊరుకోబోమన్నారు.

# డ్రగ్స్ క్రయ విక్రయాలపై ఉక్కుపాదం

**నాన్ డ్యూటీ లిక్కర్‌పై దృష్టి పెట్టాలి**

**రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారుల సమీక్షలో డీసీ దశరథ్**

సిటీబ్యూరో, జూన్ 12 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌తో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో డ్రగ్స్ క్రయ విక్రయాలు లేకుండా పూర్తిస్థాయిలో నిర్మూలించాలని, అందుకు పటిష్ట నిఘాను పెంచాలని ఎక్సైజ్ శాఖ రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమిషనర్ దశరథ్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నాంపల్లిలోని అబ్కారీ భవన్‌లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎక్సైజ్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్‌తో పాటు హైదరాబాద్‌కు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే నాన్‌డ్యూటీ లిక్కర్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి, అలాంటి మద్యాన్ని ఎక్కడికక్కడే సీజ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు పట్టుకున్న గంజాయి, బెల్లం, డ్రగ్స్, నాటుసారా, లిక్కర్‌ను ధ్వంసం చేయడానికి వెంటనే చర్యలు చేపట్టాలని, వారం రోజుల్లో నివేదికలు ఇవ్వాలని సంబంధిత ఏఈఎస్‌లను డీసీ ఆదేశించారు. డిపార్టుమెంట్‌కు చెందిన లైసెన్స్ ఫీజులు వసూలు, బకాయిలు వసూళ్లపై కూడా అధికారులు దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్, మేడ్చల్ -మల్కాజిగిరి ఈఎస్ నవీన్‌కుమార్, డీపీఈఓలు విజయ్ భాస్కర్‌గౌడ్, కృష్ణప్రియ, ఉజ్వలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్లకు చిక్కిన బాధితుడికి ఊరట

**రూ. 50.22 లక్షలు రికవరీ చేసి..**

**బాధితుడికి అందజేసిన సైబర్‌క్రైమ్ పోలీస్**

సిటీబ్యూరో, జూన్ 12 (నమస్తే తెలంగాణ): ఫెడెక్స్ కొరియర్ పార్శిల్‌లో డ్రగ్స్ అక్రమ దందా చేస్తున్నారంటూ 74 ఏండ్ల వృద్ధుడికి సైబర్‌నేరగాళ్లు ఫోన్‌చేసి బెదిరించి రూ. 1.5 కోట్లు కొట్టేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించారు. బాధితుడి ఖాతాల్లో నుంచి సైబర్ నేరగాళ్లు ఏఏ ఖాతాలకు నగదు బదిలీ చేశారు.. అనే విషయాలను పరిశీలించి రూ. 50.22 లక్షలు ఫ్రీజ్ చేశారు. ఆ డబ్బును కోర్టు ద్వారా బాధితుడికి బుధవారం అందజేసినట్లు సైబర్‌క్రైమ్స్ డీసీపీ కవిత వెల్లడించారు. ఏసీపీ చాంద్‌పాషా, కేసు దర్యాప్తు అధికారి ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌తో కలిసి డీసీపీ చెక్కును బాధితుడికి అందజేశారు.



నిందితుడు ప్రియదర్శి కుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు

# బాలికపై లైంగిక దాడి.. నిందితుడి అరెస్టు

హిమాయత్‌నగర్, జూన్ 12: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఓ వ్యక్తిని నారాయణగూడ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. బుధవారం నారాయణగూడ పీఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్,అడ్మిన్ ఎస్సై నరేశ్‌కుమార్ కేసు వివరాలను వెల్లడించారు. హిమాయత్‌నగర్ నివాసి ప్రియదర్శి కుమార్ (60) ఉంటున్న అపార్టుమెంట్‌లోనే బాలిక, ఆమె తల్లి ఉంటున్నారు. కొంతకాలంగా బాలికపై కన్నేసిన కుమార్ లైంగికంగా వేధింపులకు గురి చేస్తూ.. పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక నడవడికపై అనుమానం రావడంతో తల్లి ప్రశ్నించగా అసలు విషయం చెప్పింది. బాలిక పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ప్రియదర్శి కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. పోక్సో చట్టం కింద అతడిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. అడ్మిన్ ఎస్సై నరేశ్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.




# గంజాయి రవాణా చేస్తున్న మైనర్ అరెస్టు

మల్కాజిగిరి, జూన్ 12: గంజాయి రవాణా చేస్తున్న బాలుడిని అల్వాల్ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం.. మల్కాజిగిరికి చెందిన మైనర్(17) ఆంధ్రప్రదేశ్ నుంచి గంజాయి తీసుకువస్తున్నాడు. విశ్వసనీయ సమాచారంతో పోలీసులు అల్వాల్‌లో మైనర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా.. రెండున్నర కిలోల గంజాయిని రవాణా చేస్తున్నట్లు తెలిపాడు. గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మీ ఫోన్ రెండు గంటల్లో డిస్‌కనెక్ట్

**మనీలాండరింగ్ కేసు అంటూ సైబర్‌నేరగాళ్ల దోపిడీ**

సిటీబ్యూరో, జూన్ 12 (నమస్తే తెలంగాణ): ట్రాయ్ నుంచి కాల్ చేస్తున్నాం.. మీ ఫోన్ రెండు గంటల్లో డిస్‌కనెక్ట్ అవుతుంది.. మరిన్ని వివరాల కోసం తొమ్మిది నంబర్ నొక్కండి.. అంటూ ఫోన్ చేసిన సైబర్‌నేరగాళ్లు... తొమ్మిది నంబర్ నొక్కగానే మీపై ముంబైలో కేసు నమోదయ్యిందంటూ బెదిరించి గృహిణి వద్ద నుంచి రూ. 6.45 లక్షలు కొట్టేశారు. నగరానికి చెందిన బాధితురాలితో ఫోన్‌లో మాట్లాడిన సైబర్‌నేరగాళ్లు.. నరేశ్ గోయల్‌కు చెందిన రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ఉపయోగించిన సిమ్‌కార్డులు మీ ఆధార్‌కార్డుతో తీసుకున్నారని, సీబీఐ దీనిపై విచారణ చేస్తుందంటూ నమ్మించారు. వీడియో కాల్స్‌లో మాట్లాడాలంటూ స్కైప్‌కాల్ చేసి ఈ విషయం ఎవరికీ చెప్పకుండా మేం చెప్పింది వినండి.. ఇతరులకు తెలిస్తే మీ పరువు పోతుంది.. మేం కేసు దర్యాప్తు చేస్తున్నాం.. విచారణకు సహకరించడంటూ సూచించారు. ఆ తరువాత బ్యాంకు ఖాతాలు చెక్ చేశారు. ఆ ఖాతాల్లో ఉన్న నగదును ప్రస్తుతం ఆర్‌బీఐ ఖాతాలోకి పంపించాలంటూ ఒత్తిడి చేశారు. ఆ తర్వాత మీ అరెస్టు వారెంట్లు చూసుకోవాలంటూ ఎస్‌సీజీవోవీఎన్.ఇన్ అనే వెబ్‌సైట్ అడ్రస్‌ను పంపించి.. పరిశీలించుకోవాలని సూచించారు. నేరగాళ్ల వ్యవహారాన్ని పరిశీలించిన తరువాత బాధితురాలికి అనుమానం వచ్చి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ట్రాయ్ నుంచి అలాంటి కాల్స్ రావని, అలాంటి కాల్స్ వస్తే నమ్మొద్దని పోలీసులు సూచిస్తున్నారు.

# గొర్రెల పంపిణీ కుంభకోణంలో.. ముగిసిన మూడు రోజుల కస్టడీ

**రిమాండ్ విధించిన ఏసీబీ కోర్టు**

నాంపల్లి కోర్టులు, జూన్ 12 (నమస్తే తెలంగాణ): గొర్రెల పంపిణీ కుంభకోణంలో రిమాండ్ ఖైదీలుగా ఉన్న మాజీ పశుసంవర్ధక శాఖ మంత్రి ఓఎస్డీ గుండమరాజు కళ్యాణ్‌కుమార్, రాష్ట్ర గొర్రెలు, మేకల సహకార సమాఖ్య చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సబావత్ రాంచందర్‌ను నాంపల్లిలోని ఏసీబీ కోర్టు ఎదుట బుధవారం అధికారులు హాజరుపర్చారు. మూడు రోజుల కస్టడీ ముగియడంతో నిందితులను ఉస్మానియా దవాఖానకు తీసుకెళ్లి.. ఆరోగ్య పరీక్షలు చేయించిన అనంతరం నేరుగా ఏసీబీ కోర్టుకు తరలించారు. ఈ కేసులో ఇద్దరిని మే 31న ఏసీబీ అధికారులు అరెస్టు చేసి, కోర్టు ఎదుట ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. గురువారంతో 14 రోజుల రిమాండ్ గడువు పూర్తికానుండటంతో నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రిమాండ్ పొడిగింపు కోసం గురువారం నిందితులను జైలు అధికారులు మరోసారి కోర్టు ఎదుట హాజరు పర్చనున్నారు. ఈ నేపథ్యంలో నిందితులకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ జడ్జి అఫ్రోజ్ అక్తర్ ఉత్తర్వులు జారీ చేశారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**ఓం శివదుర్గా జ్యోతిష్యం**

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-327846

**WATER PROOFING**

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-333884

★Srinivas Water Proofing Service: Specialist in Walls, Slab Crack Filling, Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 yrs. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-333876

**PEST CONTROL**



★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-334110

**OLD AGE HOME**



★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-327838

**PACKERS & MOVERS**



★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334207

**GOLD RELEASE**

★మీ బంగారం ముత్తూట్, మణప్పురం మరియు ఏ ఇతర బ్యాంకుల్లో తాకట్టు ఉన్నా, విడిపించి కొనబడును. 100% గ్యారంటీ. Ph: 9010025779. NT-327656

**ABROAD EDUCATION**

★SAT / GRE/ IELTS Coaching at Student's home by 30+ yrs. Exp. Trainer, capable of Teaching both English and Maths. Excellent Scores! WhatsApp: 7337553535. NT-333702

**TOURS & TRAVELS**



★మహదేవ టూర్స్: చార్ ధాం యాత్ర 20 సెప్టెంబర్, అమరనాథ్ యాత్ర 7 జూలై, కాశీ యాత్ర 5 అక్టోబర్ మరియు 6 నవంబర్ @ 9908844377. NT-339515

**PLOT FOR SALE**



★101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

**PLOT FOR SALE**

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-327828

**HOUSE FOR SALE**

★Triplex Villas @ Kompally, just 100m away from Main Road, BUA 3200 Sft., Ground + 2 + Pent House, 4BHK, Home Theater, Gym, 2 Car Parkings: 7989823139, 9866809090. NT-327849

★వరంగల్ హైవే @ ఆలేరు టౌన్‌కి అతి సమీపంలో DTCP అప్రూవ్డ్ TLp No. 232/2022/H కేవలం @ 17.90 లక్షలకే indp ఇల్లు కట్టుకోవడానికి అనుకూలమైన స్థలం. స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9030751733. NT-333878

**రెసిడెన్షియల్ ప్లాట్లు**

★నియర్ యాదగిరిగుట్ట తక్కువ ధరలో రెసిడెన్షియల్ ప్లాట్స్ కలవు. క్లియర్ టైటిల్, ఫ్రీ రిజిస్ట్రేషన్, 40x30 రోడ్. సంప్ర: 6309771255. NT-320394

**INSURANCE ADVISOR**

★Health Insurance Advisor: 1) Without Investment, 2) Training and Support, 3) Additional Income, 4) Financial Freedom, 5) Life Time Income, 6) No Target - No Limit, 7) Part or Full Time. Dont' Disturb Current Job / Business / Study. For more details: 9866430054. NT-334107

**WANTED**




★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-016

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు సిబ్బంది కావలెను. *Sales Executives-20 Nos.: Salary + Incentives. *Sales Managers-10 Nos.: Salary + Incentives. *Tele Callers-05 Nos.: Salary + Incentives. Call me: 7842229101, 6303886898. NT-333707

★RTC X రోడ్స్, గాంధీనగర్ బాయ్స్ హాస్టల్‌లో హౌస్‌కీపింగ్‌కు ఊడ్చుటకు, కడుగుటకు స్త్రీ/పు, భార్యాభర్తలైనా కావలెను. మంచి జీతం, ఉచిత వసతి + భోజనం. Ph: 9949338350. NT-2387

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 9000333325ని సపోర్ట్ చేస్తాము. NT-339516

★రక్షణ సెక్యూరిటీ ఆఫీస్‌లో పని చేయుటకు టెలికాలర్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యత. 8500199996. NT-334139

★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలికాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602. NT-327629

**WANTED TEACHERS**

★Wanted Vice-Principal, Social, English, Bio/ Phy-Science, Maths, P.E.T., Hindi, Comp. for Classes 6th to 10th, English, Science, Social for 1st to 5th Class. Nadergul, Kongarakalan. 8790190846, 8977683579. NT-334144

**కావలెను**

మహిళా అభివృద్ధి సంఘం (CBO), బృందావన్ నగర్, చంపాపేట్, సరూర్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నందు ORW పోస్టులు ఖాళీగా ఉన్నాయి. MAS-CBO ORW రిక్రూట్‌మెంట్‌లు కోరుచున్నది. Positions: 05, Job Role: Out reach Worker, Qualification: 10th to Inter, Salary: 10,500/-, Travel Allowance: 1,500/-. సంప్రదించు వివరాలు: Mail ID: mashyd01@gmail.com. Ph.No.: 9553992916/ 9849184004

**TEACHERS REQUIRED**

★Wanted Trained, & Experienced Teachers to teach upto 7th Class and an Adm. / Comp. Asst. for a New School in Balaji Nagar, Yapral, Sec-Bad. Send CVs to chakrusvn@gmail.com, 9391574284. NT-334223

**CHANGE OF NAME**

★I, GUNTURI LAKSHMAMMA, W/o. Gunturi Ram Babu, R/o. H.No. 2-124/1, Kameshwar Rao Colony, Lingojiguda, Saroornagar (M), R.R. Dist. In my Passport my Name mentioned as Smt. LAKSHMI only. But I am declaring my Name GUNTURI LAKSHMI to GUNTURI LAKSHMAMMA Changed my all ID proofs i.e., Adhar Card and Pan Card. Thus my Name Changed from GUNTURI LAKSHMI to GUNTURI LAKSHMAMMA and as such the same may be carried in the all my Recorded. TT-339519

★I, RAJENDER ABHINAY BARMECHA, S/o. Rajender Barmecha, R/o. H.No. 3-1-298, Barmecha House, Nimboliadda, Kachiguda, Hyderabad, Telangana-500 027. I have Changed My Name as ABHINAY BARMECHA for all the purpose. NT-325807

★I, LAXMI CHINTALA, W/o. Shankar Chintala, Age: 56 yrs., R/o. H.No. 20-113/5, R.B.Nagar, Shamshabad, R.R. Dist.-501 218, have Changed My Name from LAXMI to LAXMI CHINTALA, W/o. Shankar Chintala for all Record purpose. NT-325807

★I, TAGORE NAGENDER SINGH, S/o. Thakur Upender Singh, R/o. H. 7-3-196/P, Tirumala Garden, Bandlaguda Jagir, Rajendranagar, Rangareddy, T.S., have Changed My Name THAKUR NAGENDER SINGH. NT-327850

★I, BOINAPALLY VENKATA SRINIVAS RAO, S/o. BV Tirupathi Kondal Rao, Born on 6th August, 1994, Residing at 3-5-82/14, YNRK Nilayam, Kukatpally, Hyderabad, have Changed My Name to BOINPALLY VENKATA SRINIVAS RAO vide affidavit Dated 10th June, 2024 at Hyderabad. NT-10870

★I, B.KANAKA MAHA LAKSHMI, D/o. B. Krishna Murthy, H.No. Old-167, Flat No. 203, Sudharshan Reddy Nagar, Chintal, Quthbullapur (M), Medchal-Malkajgiri Dist., Telangana-54, have Changed My Name as MANDALI KANKA LAKSHMI, W/o. Late Mandali Venkatasheshagiri for Record purpose. NT-339518

**LOST**

★I, HAMEED BAIG, S/o. Jahangir Baig, R/o. 12-1-988/2, North Lalaguda, Sec-bad-500 017, that I have Lost My Original Passport No. H7688312, while I was travelling from My House to Xerox Shop at North Lalaguda, Sec-bad on 05-06-2024. If found, Call: 9700445123. NT-334235

★I, BAJJURI NATARAJ, S/o. Bajjuri Sadanandam (Late), R/o. H.No. 4-1-462, North Tower Road, Karimnagar-505 001. Lost My Pssport bearing No. F4471466, while travelling from Karimnagar to Hyderabad via bus. If found, pls. Contact me: 8886137700. NT-334236

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205
సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125